Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



తిరుపతి విమానాశ్రయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న తిరుపతి నగర పాలక కమిషనర్ మౌర్య

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

మంగళవారం 29 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 133 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఇసుకలో అక్రమాలు జరిగితే..

# అధికారులదే బాధ్యత

❖ బెల్ట్‌షాపులను అనుమతించొద్దు - ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు

❖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

ఉచిత ఇసుక పథకంలో అక్రమాలు చోటుచేసుకుంటే అధికారులే బాధ్యత వహించాల్సిఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం ఆయన ఉచిత ఇసుక పథకంతో పాటు, మద్యం విధానంపైనా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక విషయంలో ఎక్కడ అక్రమాలు జరిగినా అక్కడి అధికారులనే మొదట బాధ్యులను చేస్తామని స్పష్టం చేశారు. తప్పులు నిర్ధారణయైతే వారిపైనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, దీనిని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారయంత్రాంగానికి ఆయన సూచించారు. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా తరలి పోవడానికి వీల్లేదని చెప్పారు. మద్యం షాపుల్లో ఎంఆర్‌పి కంటే ఒక్కరూపాయి ఎక్కువకు మద్యం అమ్మకాలు సాగించినా ఉపేక్షించవద్దని అన్నారు. ఎంపిఆర్‌పికి మించి అమ్మకాలు జరిపినట్లు రుజువైతే మొదటి సారి రూ.5లక్షలు ఫెనాల్టీ వేయాలని, తర్వాత కూడా ఆయా షాపుల్లో ఎక్కువకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దు చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులకు అనుమతిం చొద్దని అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే

- మిగతా 2లో..



## 'మేకిన్ ఇండియా' విమానం



**వడోదర -సూర్య వాస్తవం**

దేశ రక్షణ రంగంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. సైనిక రవాణా విమానాలను తయారు చేసే తొలి ప్రైవేటు కర్మాగారం ప్రారంభమైంది. గుజరాత్‌లోని వడోదరలో సీ-295 రవాణా విమానాల తయారీ కేంద్రాన్ని ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. టాటా సంస్థ భాగస్వామ్యంతో స్పెయిన్‌కు చెందిన ఎయిర్‌బస్ ఈ ప్యాక్టరీని నిర్మించింది. ఎయిర్‌బర్ ఇతర దేశాల్లో ఇలాంటి విమానాలను తయారు చేయడం ఇదే తొలిసారి. కర్మాగారం ప్రారంభోత్సవం సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ మధ్య సంబంధాలతో పాటు 'మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని చెప్పారు.భారత్-స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళు తున్నామని తెలిపారు. సరికొత్త భారతదేశంలో పని సంస్కృతి ఎంత వేగంగా మారిందనడానికి సీ-295 విమానాల తయారీ

- మిగతా 2లో..

## జపాన్ ఎన్నికల్లో పాలక పార్టీ

# పరాజయం



**టోక్యో -సూర్య వాస్తవంం**

ఆదివారం జరిగిన ఎన్నికల్లో జపాన్ పాలక పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కుంభకోణాలతో కళంకితమైన ప్రధాని షిగెరు ఇషిబా ప్రభుత్వాన్ని ఓటర్లు తిరస్కరించారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. ఇషిబా రాజీనామా చేస్తారన్న వార్తలొచ్చినప్పటికీ, ఆయన మాత్రం కుర్చీని అంటిపెట్టుకుని ఉన్నారు. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన జపాన్‌లో ప్రభుత్వ ఏర్పాటు అనిశ్చితిలో పడింది. పాలక ఎల్‌డిపి పార్టీ ఇంతటి దారుణ ఓటమిని చవి చూడడం 2009 తరువాత ఇదే మొదటిసారి. ఈ సారి హంగ్ ఏర్పడడంతో జపాన్ కరెన్సీ యెన్ మూడు మాసాల కనిష్టానికి పడిపోయింది. ఈ రాజకీయ అనిశ్చితి జపాన్‌ను కొన్ని వారాలపాటు వెంటాడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆర్థికపరంగా, భద్రతా పరంగా చాలా సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇటువంటి ప్రతిష్టంభనను మనం ఎంతమాత్రమూ అనుమతించలేమని ఓడిపోయిన ప్రధాని ఇషిబా వ్యాఖ్యానించారు. తాను ప్రధానిగా కొనసాగుతానన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. పార్లమెంట్ దిగువ సభలో మొత్తం 465 స్థానాలకు గాను ఇషిబా లిబరల్‌డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి), దాని సంకీర్ణ భాగస్వామి కొమెటోకు కలిపి 215సీట్లు మాత్రమే వచ్చాయి. .ఈ

- మిగతా 2లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మాత్రమే క్రెడిబిలిటీ

### పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే క్రెడిబిలిటీ ఉందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సోమవారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. 'వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి పార్టీ నేతలతో సమావేశాలను నిర్వహిస్తున్నా.

మత రాజకీయాలు చేస్తున్నందుకు బీజేపీని, హామీలు ఇచ్చి మోసం చేసినందుకు వైసీపీని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చేతులెత్తేసిన కూటమి పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీలకు క్రెడిబిలిటీ లేదని ప్రజలకు అర్థమైంది. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకం ఆసరాగా వారి సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేయాలి' అని షర్మిల అన్నారు.



### ఉక్రెయిన్ - రష్యా చర్చలు

# భారత్‌లోనే..

- యుద్ధాన్ని నరేంద్ర మోదీ ఆపగలరు!

- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వ్యాఖ్య



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

తమ దేశంపై రష్యా యుద్ధాన్ని ఆపేందుకు భారత ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ ఆకాంక్షించారు. ఈ సంక్షోభాన్ని ఆయన ఆపగలరని వ్యాఖ్యానించారు. జెలెన్స్కీ సోమవారం ఓ జాతీయ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. 'జనాభా, ఎకానమీ, పలుకుబడి, ప్రభావపరంగా భారత్

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించం డి

# డయేరియా మరణాలపై విచారణ

### - హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

**విజయనగరం-సూర్య వాస్తవం:** విజయనగరం జిల్లాలో ఇకపై డయేరియాతో ఏ ఒక్కరూ మరణించ కూడదని, అటువంటి మరణాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర హెూంశాఖ, మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి వంగలపూడి అనిత అధికారులను హెచ్చరించారు. డయేరియా ప్రస్తుతం అదుపులోకి వచ్చిందని, మరణాలపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. డయేరియా విజృంభించి పలువురు మృతి చెందిన నేపథ్యంలో మంత్రి అనిత రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి గుర్ల గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. కాలువలను, తాగునీటి పైప్ లైన్లను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. భూగర్భ జలాల కలుషితం గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్‌లో పలుశాఖల అధికారులతో సమీక్షించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలం అనగానే డయేరియా, సీజనల్ వ్యాధులు సాధారణంగా వస్తాయని , ముందస్తు చర్యలతో వాటిని నివారించాలని తెలిపారు. వచ్చే 10 రోజులు అన్ని వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని తెలిపారు.గుర్లలో డయేరియా వచ్చిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. నీటి బావులు, చేతి బోర్లను వాడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం వలనే ఈ రోజు ఈ దుస్థితి వచ్చిందని, డ్రైనేజ్ పై నుండి, పక్క నుండి వాటర్ పైప్‌లు వేశారని, అందుకే నీరు కలుషితమైందని తెలిపారు. చెత్త మీద పన్ను వేసి, ఎక్కడ చెత్త అక్కడ వదిలేశారన్నారు. జగన్ శవ రాజకీయాలు మాట్లాడుతున్నారని, ఆయన ముఖ్యమంత్రి హయాంలో ఉన్న కాలంలో ఆల్లగడ్డ, కృష్ణా, నెల్లూరు , చిత్తూరు, కర్నూలు వంటి జిల్లాల్లో చాలా మంది డయేరియాతో చనిపోయారని, ఏ రోజూ వారిని పరామర్శ చేయడానికి వెళ్ల లేదని అన్నారు . ఈ రోజు రాజకీయంగా బురద జల్లాలని చూస్తున్నారని విమర్శించారు. జగన్ నష్ట పరిహారం ప్రకటిస్తున్నారుగాని ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నిర్వీర్యం అయిందని అనడం



- మిగతా 2లో..

## డయేరియా
# మరణాలపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)
సరైనది కాదని, ఆయన కేవలం ఎమ్మెల్యేమాత్రమేనని అయినా జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఇస్తున్నామని తెలిపారు. జగన్ అమ్మ వద్దు-ఆస్తి ముద్దు అంటూ వ్యవహరిస్తున్నారని, తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వాడు, రాష్ట్ర ప్రజలకు ఏమి విలువ ఇస్తాడని అన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు ఆయన తరుపున బయట పాదయాత్ర చేసిన ఏకైక మహిళ షర్మిలన్నారు. సొంత బాబాయిని చంపేసి, సొంత చెల్లితో రాజకీయం చేశాడని విమర్శించారు. అవినాష్ రెడ్డి, భారతి రెడ్డి, తన గురించి మాట్లాడద్దని షర్మిలను భయ పెడుతున్నాడని అన్నారు. రాజకీయాలకు పనికి రానీ ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. తాము డైవర్షన్ రాజకీయాలు చేయడం లేదని, అధికారంలో ఉన్న తమకు ఆ అవసరం లేదని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను జగన్ తన సొంత అవసరాలకు ఖర్చు చేశారని ఆరోపించారు. గ్రామాలను అభివృద్ధి చేయలేదన్నారు. అందువల్లే వైసిపి సర్పంచ్‌లే ప్రభుత్వంపై కోర్టుకు వెళ్లారని అన్నారు. సమావేశంలో జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారులదే బాధ్యత..!

(మొదటిపేజీ తరువాయి)
మద్యం పట్ల కఠినంగా ఉండాలని, ఎన్‌డిపిఎల్ (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) రాకుండా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రతి షాపులో సిసి కెమెరాలు ఉండేలా చూడాలని, ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఈ రెండు వ్యవస్థల పర్యవేక్షణకు సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రతి షాపు వద్ద మద్యం ధరల పట్టిక తప్పకుండా ఉండేలా చూడాలన్నారు. మద్యం షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు మద్యం అక్రమ నిల్వలపై దాడుల చేయాలని సూచించారు. మద్యం పాలసీ, ఇసుక విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని, దాన్ని క్షేత్ర స్థాయి వరకు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందనిఅన్నారు. ప్రజల జేబులు గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించాల్సినపనిలేదని సిఎం అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ఖజానాను నిరపేరదుకు నిధులు సమీకరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖ అధికారులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహిరచారు. ఈ సందర్భంగా ఆయన ఆర్థిక పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే కొత్త ఆదాయ మార్గాలను అన్వేషిరచాలని ఆదాయ వనరుల శాఖల అధికారులను ఆదేశిరచిన నేపథ్యంలో వాటి పురోగతిపై ఆరా తీశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అనుగుణంగా ఆదాయర సమకూరడం లేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖ, మద్యం శాఖతోపాటు గనుల శాఖ నురచి కూడా వచ్చే అదనపు ఆదాయంపై నివేదికలు సమర్పించాలని గతంలోనే ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో తాజా సమావేశంలో వాటి పురోగతిపై అధికారులు వివరించారు.

**సబ్సిడీల రద్దు నిర్ణయం వాయిదా**

ఇటీవల డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇరటలిజెన్స్ అధికారులు ఇచ్చిన నివేదికలోని బియ్యం సబ్సిడీ రద్దు, ప్రత్యామ్నాయంగా నగదు బదిలీపైనా చర్చ జరిగినట్లు తెలిసిరది. అయితే తాత్కాలికంగా ఈ సబ్సిడీ రద్దు అరశాన్ని పక్కన పెట్టాలని సమీక్షలో నిర్ణయిరచినట్లు సమాచారం. నివేదికలోని మిగిలిన అరశాలపై మాత్రం సానుకూలంగానే స్పరదిరచినట్లు తెలుస్తోరది. జిఎస్‌టి, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు వంటి రంగాల్లో అవకతవకలను నివారిరచే దిశగా చర్యలు తీసుకురటే కొరతవరకు ఆదాయం మిగిలే అవకాశాలు ఉరటాయని ఆర్థికశాఖ అధికారులు అభిప్రాయపడినట్లు తెలిసింది.

## జపాన్ ఎన్నికల్లో పాలక పార్టీ పరాజయం

(మొదటిపేజీ తరువాయి)
కూటమి గత సారి ఎన్నికల్లో 279సీట్లు సాధించింది. పెరుగుతున్న జీవన వ్యయ సంక్షోభమే ఈ ఓటమికి ఒక ముఖ్య కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇద్దరు మంత్రులు, కొమెటో నేత కూడా పరాజయం పాలయ్యారు. ప్రధాన ప్రతిపక్షం కానిస్టిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ జపాన్ (సిడిపిజె)కు గతంలో 98వుండగా ఈసారి 148సీట్లు గెలుచుకుంది. అయితే ఈ కూటమికి కూడా మెజారిటీకి కావాల్సిన 233 సీట్లు రాలేదు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం 30రోజుల్లోగా ఈపార్టీలు పాలించే కూటమిని రూపొందించుకోవాల్సి వుంటుంది. నెల రోజుల క్రితమే ఇషిబా ప్రధాని పదవి చేపట్టారు. ఈ పరిస్థితుల్లో ఆయన ఎంతకాలం పదవిలో వుంటారో స్పష్టంగా తెలియడం లేదు. కాగా తాము కూడా ఇతర పార్టీలతో చర్చలు జరిపి ఒక నిర్ణయానికి రావడానికి కృషి చేస్తామని సిడిపిజె నేత యోషిహికో నోడా చెప్పారు.

## ఉక్రెయిన్ - రష్యా చర్చలు భారత్‌లోనే..

(మొదటిపేజీ తరువాయి)
అతిపెద్ద దేశం. అంత పెద్ద దేశానికి మోదీ ప్రధానిగా ఉన్నారు. ఉక్రెయున్‌పై యుద్ధాన్ని ఆయరు ఆపగలరు. తదుపరి శాంతి చర్చలు ఇండియాలో జరుగుతాయని ఆశిస్తున్నాను. యుద్ధాన్ని ఆపే ప్రయత్నాలు మోదీ కచ్చితంగా చేయగలరు. చర్చలకు అందరం సన్నద్ధం కావాలి. అయితే మేం కోరుకుంటున్న ఫార్మాట్లో అంటే మా షరతుల ప్రకారం ఇవి జరగాలి. ఎందుకంటే యుద్ధం మా భూభాగంలో మాపై జరుగుతోంది' అని తెలిపారు. తమ ఇంధన మౌలిక వసతులపై రష్యా దాడులు.. తమ భూభాగంలోకి చొచ్చుకొస్తుండడం.. శీతాకాలం సమీపిస్తుండడం.. వంటి పరిణామాలు తమ దేశానికి పెను సవాల్‌గా మారాయని చెప్పారు. అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో అమెరికా సహకారంపై అనిశ్చితి నెలకొందని.. డొనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తే తమకు సైనిక సాయం గందరగోళంలో పడుతుందని అన్నారు. తాము రూపొందించిన 'విజయ ప్రణాళిక', నాటో సభ్యత్వం ఇవ్వాలని కోరడం.. రష్యాతో చర్చల్లో బేరసారాల కోసం కాదని చెప్పారు. భవిష్యత్‌లో పశ్చిమ దేశాలు తమ అభిప్రాయం మార్చుకోకుండా ఉండేందుకే ఉక్రెయిన్‌ను నాటోలోకి ఆహ్వానించాలని కోరుతున్నామన్నారు. యుద్ధం ఆగిపోవాలని మోదీ ఊరకే మాటలు చెప్పడం కాదని.. నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రష్యా బలవంతంగా 1,000 మంది ఉక్రెయిన్ పిల్లలను తీసుకెళ్లిందని.. వారిని తిప్పిపంపేందుకు ఆ దేశాధ్యక్షుడు పుతిన్‌పై ఆయన ఒత్తిడి తేవాలని కోరారు.

# 'మేకిన్ ఇండియా' విమానం

(మొదటిపేజీ తరువాయి)
కేంద్రం ప్రారంభోత్సవమే నిదర్శనమన్నారు.రెండేళ్ల కిందట ఈ కర్మాగారం నిర్మాణ పనులు ప్రారంభించామని.. ఇప్పుడది విమానాల ఉత్పత్తికి సిద్ధమైందని చెప్పారు. రెండేళ్లలో తొలి విమానం అందుబాటులోకి వస్తుందన్నారు. భవిష్యత్తులో ఇక్కడ తయారయ్యే విమానాలను ఇతర దేశాలకు ఎగుమతి కూడా చేస్తారన్న విశ్వాసం తనకుందన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం తీసుకున్న పటిష్ఠ చర్యలతో దేశంలో రక్షణ తయారీ రంగం సరికొత్త శిఖరాలకు చేరిందని తెలిపారు. గడిచిన ఐదారేళ్లలో దేశంలో దాదాపు 1000 రక్షణ స్టార్టప్‌లు ప్రారంభమయ్యాయని.. గత పదేళ్లలో దేశ రక్షణ ఎగుమతులు 30 రెట్లు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం 100కు పైగా దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తున్నామన్నారు. "ఇటీవల భారత ముద్దు బిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన బతికి ఉంటే.. ఈ రోజు ఇక్కడ మన మధ్యే ఉండేవారు. ఎక్కడ ఉన్నా ఆయన ఈ కార్యక్రమాన్ని చూసి సంతోషిస్తారు" అని మోదీ నివాళి అర్పించారు. భారత్‌ను వైమానిక హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మేడిన్ ఇండియా పౌర విమానం కూడా తయారవుతుందని, దానికి ఇలాంటి కర్మాగారాలు దారి చూపుతాయని చెప్పారు.

**మోదీ దూరదృష్టికి ఈ ప్రాజెక్టు నిదర్శనం**

వడోదర కర్మాగారం నుంచి రెండేళ్లలో తొలి సీ-295 విమానం అందుబాటులోకి వస్తుందని స్పెయిన్ ప్రధాని సాంచెజ్ చెప్పారు. భారత్‌ను పారిశ్రామిక పవర్‌హౌసగా మార్చాలని, పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు గమ్యస్థానంగా మార్చాలన్న ప్రధాని మోదీ సంకల్పం, దూరదృష్టికి ఈ ప్రాజెక్టు నిదర్శనమని కొనియాడారు. తమ దేశం భారత్‌కు నమ్మకమైన, వ్యూహాత్మకమైన భాగస్వామి అని చెప్పారు. టాటా సంస్థ దిగ్గజాలకే దిగ్గజమని కొనియాడారు. టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. రెండేళ్లలోనే తొలి విమానాన్ని అందజేస్తామని ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. తొలి విమానాన్ని కూడా మోదీ చేతుల మీదుగానే ప్రారంభిస్తామని, అందుకోసం ఆయన సమయం కూడా తీసుకుంటామని చెప్పారు. ఇది రతన్ టాటా కలల ప్రాజెక్టు అన్నారు. ఇది టాటా గ్రూప్‌కే కాదని, యావత్ దేశానికే చరిత్రాత్మకమైన రోజని పేర్కొన్నారు. 56 సీ-295 విమానాల కొనుగోలుకు 2021 సెప్టెంబరులో భారత్ ఎయిర్‌బస్‌తో రూ.21 వేల కోట్ల విలువైన ఒప్పందం చేసుకుంది. ఇందులో 16 విమానాలు ఇప్పటికే భారత్‌కు చేరుకున్నాయి. మిగిలిన 40 విమానాలు వడోదరలోని కర్మాగారంలో తయారు చేస్తారు. ఈ విమానాల్లో 40-45 మంది పారాట్రూపర్లు లేదా 70 మంది పౌరులు ప్రయాణించొచ్చు. 5-10 టన్నుల వస్తువులను రవాణా చేసే సామర్థ్యంతో వీటిని రూపొందిస్తున్నారు. కర్మాగారం ప్రారంభోత్సవం సందర్భంగా మోదీ, సాంచెజ్‌లో వడోదరలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు నుంచి టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్ వరకూ 2.5 కి.మీ. మేర సాగిన ఈ రోడ్ షోలో ఇద్దరు నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్సాహంగా ముందుకు కదిలారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్‌ను వీరిద్దరూ కలిసి ప్రారంభించారు.

# అక్రమార్జనకు నాపేరు వాడేస్తున్నారు..!

- బాధేస్తోందన్న బొజ్జల సుధీర్
- టీడీపీ, జనసేన నేతల వాగ్వాదంతో శ్రీకాళహస్తి సమీక్ష నేటికి వాయిదా
- గొడవలతో అర్ధంతరంగా ముగిసిన సత్యవేడు సమీక్ష
- చంద్రగిరిలోనూ టీడీపీ, జనసేన నేతల వాగ్వాదం
- తిరుపతిలో అధికారులపై కూటమి నేతల ఫిర్యాదు
- ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సూళ్లూరుపేట బీజేపీ నేతల ఫిర్యాదు
- తిరుపతిలో ఇన్‌చార్జి మంత్రి ఎదుట జిల్లా కూటమి నేతల పంచాయితీ



**తిరుపతి-సూర్య వాస్తవం**

'అనవసరంగా చెడ్డపేరు వస్తోంది. ఎమ్మెల్యేగా ఎందుకయ్యామా అని బాధేస్తోంది' అంటూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వాపోయారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో సోమవారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గాల వారీగా కూటమి నేతలతో సమావేశాలు నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కూటమి నేతలతో మంత్రి సమీక్ష సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. తన నియోజకవర్గంలో ఇసుక అధికంగా ఉండటంతో ఎవరు పడితే వారు తవ్వకాలకు, అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు. వాళ్లంతా తన పేరు చెప్పి చెడ్డపేరు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ఇరుగుపొరుగు నియోజకవర్గాల వారూ ఇక్కడి ఇసుకపై కన్నేసి దుర్వినియోగం చేస్తున్నారని, దాన్ని తనకు ఆపాదించి వైసీపీ అనుకూల మీడియా అప్రదిష్టపాలు చేస్తోందని వేదన చెందారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ఇసుక అక్రమాలను అడ్డుకోవాలే తప్ప ఇలా నిరాశగా మాట్లాడడం తగదంటూ ఆయన్ను మంత్రి సత్యప్రసాద్ అనునయించారు. గత ఐదేళ్లలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నేతలు బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. అప్పటి రెవెన్యూ అధికారులతో కలసి వైసీపీనేతలు పెద్ద ఎత్తున భూ రికార్డులు తారుమారు చేయడంతో ఇపుడు ప్రజల నుంచీ ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. వాటి పరిష్కారానికి ఇపుడున్న రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. భూ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఇసుక విషయంలో పాత వైసీపీ విధానాన్నే అనుసరిస్తున్నందున చెడ్డపేరు వస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అభిప్రాయపడ్డారు. అధికారులతో పకడ్బందీగా పనిచేయిస్తే చెడ్డపేరు రాదన్నారు. తమకు ఎలాంటి ప్రాధాన్యతా లేదని, ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం లేదంటూ జనసేన ఇంఛార్జి నగరం వినుత తదితరులు ఫిర్యాదు చేశారు. వైసీపీపై పోరాడిన తమపై 17 అక్రమ కేసులున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, టీడీపీ గెలుపునకు పనిచేయలేదని, ప్రచారానికి దూరంగా ఉన్నారని టీడీపీ నేతలూ ప్రత్యారోపణ చేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల నడుమ వాగ్వాదం చోటుచేసుకోవడంతో మంత్రి సమావేశాన్ని ముగించారు. మంగళవారం ఉదయం మరోసారి సమావేశమవుదామని వాయిదా వేశారు.

**వైసీపీ కార్పొరేటర్లను చేర్చుకోవద్దు**

తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నేతలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి, దౌర్జన్యాలతో ఏకగ్రీవాలైన వైసీపీ కార్పొరేటర్లను టీడీపీలోకి చేర్చుకోవద్దంటూ పలువురు నేతలు ఇన్‌చార్జి మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీ చేర్చుకోకపోతే మరో పార్టీలో చేరే అవకాశాలు ఉంటాయికదా? అన్న మంత్రి ప్రశ్నకు.. కూటమి పార్టీలన్నీ ఒకే మాటపై ఉంటే వైసీపీ వాళ్లకు అవకాశం ఉండదని, రాబోయే ఎన్నికల్లో కూటమి పార్టీలో కష్టపడిన నాయకులకు కార్పొరేట్ టికెట్లు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై అధిష్ఠానంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని మంత్రి బదులిచ్చారు.

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపైనా టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. వీఐపీల పర్యటనల్లో తమకు సమాచారం ఉండడంలేదని, వైసీపీ నాయకులతో అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెబుతుండగా..జనసేన నాయకులు ఖండించారు. తమ సమస్యలపై కమిషనరు మౌర్య స్పందించడం లేదని, ఆమెను బదిలీ చేయాలని టీడీపీ నాయకుడొకరు మంత్రికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తిరుమలలో రెవిన్యూ విభాగంలో పనిచేస్తున్న ఓ అధికారి అక్రమ దుకాణాల ఏర్పాటుకు కారకుడంటూ ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని పలువురు మహిళా నేతలు కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు శ్రీనివాసులు, బొజ్జల సుధీర్, పులివర్తి నానీ, జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్, బీజేపీ నేత అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రగిరి జనసేన నేతపై ఫిర్యాదు**

చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన నేత తీరుపై పలువురు టీడీపీ నాయకులు మంత్రికి ఫిర్యాదు చేశారు. తొలుత జనసేన నేత ఒకరు తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాజకీయంగా అణగదొక్కేందుకు యత్నిస్తున్నారని ఆరోపించడంతో టీడీపీ నాయకులు ఎదురు దాడికి దిగారు. భూ వివాదాలు, కబ్జాల్లో తలదూర్చి కూటమి పార్టీలకు, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. వైసీపీ ముఖ్యనేతతో రాజీపడి, వైసీపీ వర్గీయులకు అనుకూలంగా సిఫారసులు చేస్తున్నారని పలు ఉదంతాలు ప్రస్తావించారు. ఓ మహిళా నేత తన వ్యక్తిగత సమస్య విషయంలో జనసేన నేత ప్రత్యర్థులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. దీంతో మంత్రి సర్దిచెప్పారు. ఎమ్మెల్యే పులివర్తి నానీ మాట్లాడుతూ ఏ స్థాయి నాయకుడు సిఫారసు చేసినా తాను వైసీపీ వ్యక్తులకు పనులు చేయనని, వైసీపీకి అనుకూలంగా పనిచేసిన వారి బదిలీలకు సిఫారసు చేయనని తేల్చి చెప్పారు.

**అర్ధంతరంగా ముగిసిన 'సత్యవేడు' సమావేశం**

సత్యవేడు సమీక్షకు సస్పెన్షన్‌లో ఉన్న కారణంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరు కాలేదు. నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త శ్రీపతి బాబు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జులు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే హేమలత కూడా హాజరు కావడంతో గొడవ జరిగింది. తొలుత ఎమ్మెల్యే అనుకూల వర్గానికి చెందిన నేతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేపై సస్పెన్షన్ విధించడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని మంత్రి ఎదుట వాపోయారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండు చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఓడిపోవాలనే ఉద్దేశంతో ఇండిపెండెంట్ అభ్యర్థికి అనుకూలంగా పనిచేసిన హేమలతను సమావేశానికి ఎలా పిలిచారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వైసీపీ వారికి పనులు చేస్తున్నారని, కాబట్టి సస్పెన్షన్ ఎత్తివేయకూడదని వ్యతిరేక వర్గ నేతలు పట్టుబట్టారు. తమకు ఎలాంటి ప్రాధాన్యతా ఇవ్వడం లేదంటూ జనసేన నేతలు మంత్రికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సమావేశం రచ్చరచ్చగా మారడంతో వచ్చే నెల 10 లేదా 11న ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామంటూ మంత్రి సమీక్షను ముగించారు.

## భూ కబ్జాదారులపై
# చర్యలు తీసుకోవాలి

**- తిరుపతి ప్రెస్ క్లబ్ లో బాధితుల ఆవేదన**

**తిరుపతి -సూర్య వాస్తవం:** తిరుచానూరు హైవే.. అర్బన్ హాట్ ఎదురుగా ఉన్న.. పీఎస్ 4 ప్రక్కన ఉన్న తమ 72 సెంట్లు భూమిలో 21 సెంటు ను.. డిఎస్పి భాస్కర్ నాయుడు వారి అనుచర గణం 2012లో నకిలీ పత్రాలు సృష్టించి.. కబ్జాకు పాల్పడ్డారని.. దీనిపై తాము చట్ట , న్యాయపరంగా పోరాడుతున్నామని.. అయినా తమకు న్యాయం జరగలేదని .. ఈమధ్య కబ్జా జరిగిన స్థలంలో వైన్ షాపు ఏర్పాటు చేశారని.. తిరుపతి ప్రెస్క్లబ్లో బాధితులు చిత్తూరు జిల్లా నగిరి , ఏకాంబర కుప్పం కు చెందిన ఎన్ . పి. జీవానందన్ వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. వీరు మాట్లాడుతూ.. తన తండ్రి 1986లో తిరుపతి , తిరుచానూరు లెక్క దాకాలా సర్వేనెంబర్ 255 /1 బి 1 పూరా విస్తీర్ణం తమ 72 సెంట్లు భూమి తరతరాలుగా మా పూర్వీకులు మా తండ్రి ఎన్ . జి . పాండురంగన్ నుంచి తమకు సంక్రమించిందని, గత నాలుగు దశాబ్దాలకు సంబంధించిన భూమి పత్రాలను మీడియా ముందు చూపించారు. కె వి బి పురం మండలం కు చెందిన డి.ఎస్.పి భాస్కర్ నాయుడు తిరుపతిలో విధులు నిర్వహించి చివరిగా కె. వి . బి పురం లోనే రిటైర్డ్ అయ్యారని తెలియజేశారు. ఈ భాస్కర్ నాయుడు కి తమ భూమి చుట్టూ ఉన్న 48 ఎకరాలకు సంబంధించిన ఎమ్మార్వో అడంగల్ నందు ఒక సెంటు స్థలం కూడా లేదని ... ఇతనికి సంబంధంలేని స్థలాన్ని దురాశతో దోచుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిపై ఎలాంటి వివాదం లేదని .. తమ భూమి పక్కనున్న ప్రభుత్వ భూమి లో రాజకీయ గొడవలు ఉన్నాయన్నారు. తమది రిజిస్టర్ కాబడిన ప్రైవేటు ల్యాండ్ అని గత చరిత్రను తెలియజేశారు. తాము పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగక పోగా.. స్థానిక ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో తనపైనే ఎఫ్ఐఆర్ కట్టారని... ఇది ఫోన్ ద్వారా పోలీస్ స్టేషన్ నుండి తమకు తెలియజేశారని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి పూర్తి వివరాలను తెలుసుకొని , తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# ఆర్డీవో ఆధ్వర్యంలో బాణసంచా దుకాణాలకు లక్కీ డ్రిప్



**పులివెందుల - సూర్య వాస్తవం ప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలకు లక్కీ డ్రిప్ ద్వారా దుకాణ నెంబర్లను కేటాయించారు. సోమవారం ఈ లక్కీ డ్రిప్పును ఆర్డిఓ భాను శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో సుమారు 41 షాపులు ఉండగా ఈ 41 షాపులకు లక్కీ డ్రిప్ ద్వారా నెంబర్లను కేటాయించి ఆర్డీవో చేతుల మీదుగా లక్కీ ట్రిప్పును తీయించారు. ముందుగా మొదటి షాపును ఉదయ్ కుమార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తాసిల్దార్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన మంత్రి



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన ఫర్నిచర్ షాప్ ను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పటాన్ షాహుల్ ఫర్నిచర్ షాప్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఫర్నిచర్ షాపు దినదినాభివృద్ధి చందాలన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి షాపులు మరిన్ని ఏర్పాటుచేసి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్య రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, రాజు, న్యూ ఆంధ్ర ముబారక్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ

## - తహసీల్దార్ మురాషావలి



**సిద్దవటం - సూర్యవాస్తవం:** రైతు భూ రీసర్వే సమస్యల పరిష్కారం కోసమే ఈ గ్రామసభలను నిర్వహిస్తున్నామని సిద్దవటం తహసీల్దార్ మురాషావలి తెలిపారు. సిద్దవటం మండలంలోని ఎస్. రాజంపేట గ్రామంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురాషావలి మాట్లాడుతూ రైతులు భూముల రీసర్వే పై పరిష్కారం కొరకు ఈ గ్రామ సభలు జరుతున్నాయన్నారు. కొంత మంది రైతులు మిట్ట ప్రాంతాల్లో ఉన్న భూములకు వెళ్లేందుకు రహదారి కావాలని గ్రామ సభలో అర్జీలను సమర్పించారన్నారు. రహదారిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు ప్రభాకర్ రెడ్డి, సచివాలయ సర్వేయర్లు ఖాజాముద్దీన్, పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్లు రమణ, సంజీవరాయుడు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అమరవీరుల దినోత్సవంలో రక్తదానం



**పులివెందుల - సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పి మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి, వేంపల్లి సీఐ సురేష్, ఎస్ఐ నారాయణ ఇతర పోలీసు అధికారులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు భార్గవ్, నాహిద్, రాజేశ్వరి స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** కడప నగర సమీపంలోని ఊటుకూరు వద్ద భగత్ సింగ్ నగర్ కు చెందిన అన్వర్ భాష తన సొంత పనులను కడపలో ముగించుకొని ఇంటికి వస్తుండగా అదుపుతప్పి సోమవారం డివైడర్ను ఢీకొన్నాడు. ఈ ఘటనలో అన్వర్ భాషకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 కు సమాచారం అందించి రిమ్స్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న సీకే దీన్నే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యక్తి వివరాలను సేకరించారు.

# ఎన్నో బలిదానాలతో స్వరాజ్యాన్ని సాధించాం..!





**మైదుకూరు - సూర్య వాస్తవం:** శతజయంతోత్సవ సందర్భంగా మైదుకూరులో భారీ పథసంచలన విజయోత్సవం తరలివచ్చిన మైదుకూరు హిందూ బంధువులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతవసంతం లోకి (100 సం"లు) అడుగిడుతున్న శుభ సందర్భంగా మైదుకూరు నగర కేంద్రంలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్వయం సేవకులు అందరూ ఘణవేష్ (సంఘ యూనిఫార్మ్) తో రూట్ మార్చ్‌లో దాదాపు సుమారుగా 1000 మంది పైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మైదుకూరు కడప రోడ్డు దేవాలయం నుండి 12 గంటలకు భోజన కార్యక్రమం చేసుకొని 2 గంటలకు స్వయం సేవకుల సమ్మేళనం, 3.30 సార్వజని కోత్సవం హిందూ బంధువులు (కుటుంబాలతో), మైదుకూరు ఖండ కార్యవాహ పాశం అనిల్ ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ సాయిబాబా కళ్యాణ మండపం నందు నిర్వహించిన స్వయం సేవకుల నిర్వహణలో ముఖ్యఅతిథిగా శీలం రమేష్ బాబు, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ఆంధ్రప్రదేశ్ వక్తగా భయ్యా వాసు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఇదిఒక హిందూ జాతీయ వాద సంస్థ. డా.కేశవ్ బలీరాం హెడ్గేవార్ ఈ సంస్థను మహారాష్ట్ర లోని నాగపూర్లో 1925లో విజయదశమి నాడు మొదలు పెట్టారు. ప్రారంభ ప్రేరణ హిందూ క్రమశిక్షణ ద్వారా పాత్ర శిక్షణ ఇవ్వడం, భారతీయ హిందూ సమాజాన్ని ఒక హిందూ రాష్ట్ర (హిందూ దేశం) గా ఏర్పాటు చేయడం. ఈ సంస్థ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం యొక్క విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుంది. హిందూ సమాజాన్ని "బలోపేతం చేయడానికి" హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుంది. ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో యూరోపియన్ మితవాద సమూహాల నుండి ప్రారంభ ప్రేరణ పొందింది. క్రమంగా, ఆర్ఎస్ఎస్ ఒక ప్రముఖ హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగింది అని ప్రతి వాడవాడలో సంఘాన్ని ప్రారంభించాలని స్వయం సేవకుల స్థాయిని పెంచాలని ఎన్నో ఏళ్ల పోరాట ఫలితమే దేశంలో విద్రోహ శక్తుల నుండి దేశాన్ని కాపాడడంలో ఆర్ఎస్ఎస్ ముందుండి పోరాడుతుందని వీర ధీర మాతలు కన్నా భరతవాణి మన దేశమని ఈ దేశం సంస్కారపు రుధిరం ప్రతి భారతీయుని హృదయంలో ప్రవహిస్తూనే ఉందని వాత్సల్య పూర్ణ ఓ మాతృభూమి నేను నీకు ఎల్లప్పుడూ నమస్కరిస్తానని ఓ హిందూ భూమి నీవల్ల నేను సుఖముగా వర్ధిల్లుతున్నానని ఓ పుణ్యభూమి నీ కార్య సాధనకై ఈ నా శరీరమును సమర్పించబడుతుంది కార్యము కొరకే కటిబద్ధులమై ఉన్నామని దానిని నెరవేర్చుటకై శుభాశీస్సులతో మాకు శక్తిని ప్రసాదించమని విశ్వము గెలువ లేని శక్తిని ప్రపంచం మోకరిల్లినట్టు సౌశీల్యమును మేము బుద్ధిపూర్వకముగా స్వీకరించి జ్ఞానమును ప్రసాదించమని తీవ్రమైన గేయ నిష్ట మా హృదయాలలో ఎల్లప్పుడూ జాగృతమై ఉండాలని విజయ సీలు అయిన మా సంఘటిత కార్యశక్తి మా ధర్మమును రక్షించి మా ఈ రాష్ట్రమును పరమ వైభవ స్థితికి చేర్చుటలో నీ ఆశీస్సులు వచ్చే మిక్కిలి సమర్థవంతంగా తయారు చేయాలని ఆ భరతమాతను నిరంతరం శిరసు వంచి వందనాలు సమర్పిస్తూ ఉండాలని దేశమనే ప్రమిదలో దీపం వెలిగించాలని జీవితాన్ని కొంతైనా దేశానికి పంచాలని ఇవ్వడమే మన జాతి లక్షణం పలమలిచ్చుటనే గాని కోరదు ఏ ఫలితం ఎన్ని యుగాలు అయినా గాని మారనిది ఈ గుణం కలిసి బతకడం మన ధర్మం మర్మం ఉడతకు ఉన్న భక్తి అంటే ఉన్నదంతా ఇవ్వడమే కదా తన దేదీ కాదంటూ సర్వమార్పించాలని సమర్పణమే మన జీవిత సూత్రమని సమితలై వ్యాపించి సుగంధంగా ఉండాలని మానవ కళ్యాణమునకై మునుల వలె బ్రతకాలని ఆ జీవన బ్రతుకంతా అమ్మను అదే భరతమాతను పూజించాలని వైభవ పరతావనికై సంఘ శాఖ పిలుస్తుందని దేశద్రోహుల మూకలు భూస్థాపితం కావాలని స్వదేశానికి కీర్తించే కథనాలే నడవాలని ఎన్నో బలిదానాలతో స్వరాజ్యాన్ని సాధించారని స్వాతంత్రం కోరి మరో మహెూద్యమం నిర్మించాలని పూజనీయులు డాక్టర్ జి ప్రారంభించిన యజ్ఞం ఇది శతవస్తముల వైభవము ఆవిష్కరణకు తరుణమిది శతాబ్ది పిలుపును గమనిద్దాం అధిక సమయం పని చేద్దామని తన మన దర్పణం అర్పిద్దాం తల్లి వైభవం సాధిద్దాం నిత్య శాఖలో నిత్యత్వం ఆటపాటలతో నేను నాదని మరిచి మనము మనదనే కోరిక కోరాలని హిందుత్వమే ఊపిరిగా జీవన పదమును నడవాలని సమాజ హితమును ఎంచేతమని సంస్కారమును పంచాలని రేపటి తరముల బాటలుగా దారి దీపమై వెలగాలని ఒకరికి ఒకరం తోడవుతూ జగమంతటా నిండాలని విశ్వ గురువు విరాజిల్లగా లోకమంతా సుఖశాంతిగా నిండాలని అని తెలిపారు.

పట్టణ పురవీధులో పథ సంచలనం తో కడప రోడ్డు నుండి బయలుదేరి శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నాలుగు రోడ్ల యందు నుండి ప్రొద్దుటూరు రోడ్డు వినాయక నగర్ నుండి నంద్యాల రోడ్డు అనంతరం బద్వేల్ రోడ్డు మీదుగా వనిపెంట రోడ్డులో అంకాలమ్మ దేవాలయం వరకు హిందూ బంధువులు, మహిళలు, వారికి పూలతో దారి పొడవునా స్వాగతం పలుకుతూ హిందూ బంధువులందరూ ఐక్యత చాటి ఆలయ ఆవరణంలోకి చేరారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, స్వయంసేవక్ కార్యనిర్వాకులు, సంఘ కర్తలు నియోజకవర్గ సంఘ కర్తలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.





# ఉల్లాస భరితంగా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే




**వీరబల్లి - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన వీరబల్లి లోని ఎస్డికెఆర్ డిగ్రీ %ఒ%పిజి కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎస్సై మోహన్ నాయక్, ఏపిజిబి బ్యాంక్ మేనేజర్ మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు అపుడే కళాశాలకు కాని, తల్లి తండ్రులకు కాని పేరు ప్రఖ్యాతలు వస్తాయని విద్యార్థులకు సూచించారు. బ్యాంక్ మేనేజర్ మనోహర్ మాట్లాడుతు విద్యార్థులు విద్యార్ధి దశలోనే ఉన్నత లక్షాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినపుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు దేశ భవిత నేటి యువత పైనే ఆధారపడి ఉంది. విద్యతో పాటు సామాజిక సేవను నేటి విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. పేద పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడానికి ఇబ్బందులు పడుతుండంతో వాటిని దూరం చేసేందుకే జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న విఆర్డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాల స్థాపించింబడినదని తెలిపారు. సభా కార్యక్రమం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో ఆకట్టుకొన్నాయి అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ చైర్మన్ సురేంద్రారెడ్డి సురేంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు నాగయ్య, రమణ, లక్ష్మణ్, గీత, అంజలి, శ్రీను, గోపి, నాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు మినుము విత్తనాలు పంపిణీ



**చెన్నూరు - సూర్య వాస్తవం:** నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ( జాతీయ ఆహార భద్రత పథకం) ద్వారా 2024 రబీ కి గాను 100 శాతం సబ్సిడీపై రైతులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కె శ్రీదేవి తెలిపారు. మండలంలోని శివాల పల్లె, ఉప్పరపల్లె గ్రామ రైతులకు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విత్తనాలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. చెన్నూరు మండలం కు 500 మినీ కిట్లు మినుము విత్తనాలు వచ్చాయని ఒక్కొక్క కిట్ కు నాలుగు కేజీల విత్తనాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ విత్తనాలన్నీ కూడా శుద్ధి చేసిన విత్తనాలని రైతులు రైతు సేవ కేంద్రాలకు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకెళ్లి అక్కడ బయోమెట్రిక్ పద్ధతి ద్వారా విత్తనాలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. అదేవిధంగా మండలంలోని రామనపల్లె గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ తాడిగుడ్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న) ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మినుములు పంపిణీ చేశారు ఈ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు టి.కమలి, డి.చరణ్ కుమార్ రెడ్డి, సునీల్, కార్యదర్శి గురువేశ్వరరావు, నాగేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఉపయోగంపై శిక్షణ

**శాంతిపురం – సూర్య వాస్తవం :** రీజినల్ లెవెల్ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ హబ్, స్పోక్ ఇన్చార్జి టీచర్స్‌కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక శ్రీ శ్రీ పరమహంస యోగా నంద విద్యాలయంలో నిర్వహించారు. ఈ శిక్షణ కు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, కడప ,అనంతపురం, సత్యసాయి, నంద్యాల, ప్రకాశం, కర్నూలు జిల్లాల నుండి 50 మంది ల్యాబ్ ఇంచార్జ్ టీచర్స్ హాజరయ్యారు. ఈ కార్య క్రమాన్ని చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిని బి వరలక్ష్మి, సమగ్ర శిక్షాణా ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం లో పాల్గొన్న సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్లను ఉపయోగించుకొని విద్యార్థులలో సృజ నాత్మక ఆలోచనలను పెంపొందింపజేస్తూ, నూతన ఆవిష్కరణలను రూపొందించా లని అన్నారు. డి.డబ్ల్యూ.ఎం.ఎ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠ శాలల్లో అందు బాటులో ఉన్న సాంకేతిక పరికరాలను ఉపయో గించుకొని విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందింప చేయాలని అన్నారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్.వి.రమణ మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్, జనరల్ ల్యాబ్స్, పాల్ ల్యాబ్స్, స్టెమ్ ల్యాబ్స్, నిశ్చల్ ల్యాబ్స్ లను ఉపయోగించుకొని విద్యార్థులకు వీలైనంతవరకు ఆక్టివిటీ బేస్డ్ పద్ధతిలో సమర్థవంతంగా బోధన నిర్వహించా లని తద్వారా




స్టేట్ టాస్క్ ఫోర్స్ మెంబర్ షాహీన పర్వీన్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 2022 నుండి రాష్ట్ర అధికారులు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ బలోపేతానికి తీసుకున్న చర్యలు, ప్రతి జిల్లా హబ్ మరియు స్పోక్ ఏ టి ఎల్ ఎస్ ఏర్పాటు చేయడం వాటి శిక్షణ తరగతులు మన విద్యార్థులను భావి శాస్త్రవేత్తలను తయారు చేయడానికి చాలా ఉపయోగపడతా యని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ హబ్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రోన్ హబ్ విజన్ గూర్చి, విజయవాడ లో జరిగిన డ్రోన్ హబ్ విన్యాసం గూర్చి ఆసక్తికరంగా ప్రసంగించారని తెలిపారు. కార్య క్రమం లో పాల్గొన్న ప్రతిఒక్క ఉపాధ్యాయుడు గుడిపల్లి మండలంలోని అగస్త్య ఫౌండేషన్ కు తప్పనిసరిగా సందర్శించి సాంకేతిక జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డ్వామా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ , బి.ఆర్.డి హాస్పిటల్స్ చైర్మన్, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సురేష్ బాబు, శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ చైర్మన్ కరస్పాండెంట్ గోపాల్ జి అగర్వాల్, శాంతిపురం ఎం.ఈ.ఓ చంద్రశేఖర్,తీగల వెంకటయ్య, ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, చిత్తూరు జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్.వి. రమణ అటల్ టింకరింగ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ మెంబర్ షాహీన పర్వీన్, చిత్తూరు జిల్లా అబ్బాస్ట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ భువనేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### - 28 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు



**చిత్తూరు- సూర్య వాస్తవం :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్.పి ని మరియు చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు... చీటింగ్ – 2, కుటుంబ తగాదాలు – 5, వేదింపులు – 1, ఇంటి తగాదాలు – 3, భూ తగాదాలు – 8, డబ్బు తగాదాలు – 6, ఆస్తి తగాదాలు – 3.

## ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

### - ఎంపీడీవో మహేష్ రెడ్డి



**పాలసముద్రం – సూర్య వాస్తవం :** ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మహేష్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సోమవారం ఆధార్ క్యాంపును నిర్వహించారు. ఎంపీడీవో ఆధార్ క్యాంపును పరిశీలించి మండలంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం పాలసముద్రం పంచాయతీ సచివాలయంను ఎంపీడీవో తనిఖీ చేశారు. మొదటగా అటెండ్ రిజిస్టర్ పరిశీలించారు,అయన సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి రమేష్ బాబు , పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో రమణయ్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్వామికి నివాళులర్పించిన పామిడి వీరా

**పామిడి రూరల్ –సూర్య వాస్తవం :** పామిడి మండలం పాళ్యం గ్రామంలో పామిడి మండలం మాజీ ఎంపీపీ గుర్రం నారాయణ స్వామి గుండెపోటుతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ,ఏ డి సి సి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడిబివీరా వారి ఇంటి దగ్గరకి వెళ్లి మరణించిన నారాయణస్వామి భౌతికకయానికి నివాళులర్పిచారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.






## సేంద్రియ ఎరువులతో వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన

**యాదమరి- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా యాదమరి మండల పరిధిలోని సుచి సింధియా ఫీల్డ్ ఆఫీస్ జోడి చింతల ట్రైనింగ్ సెంటర్ నందు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం ఉత్పత్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పద్మజ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను సాధించుటకు సేంద్రియ ఎరువులు వాడాలని రసాయనిక మందులు బదులు బయో ఫెర్టిలైజర్ఉపయోగించాలని మట్టి పరీక్ష చేసి ఏ కాలానికి ఏమి పంట వేయాలని రైతు వ్యవసాయదారులకు క్లుప్తంగా తెలియజేశారు.అదేవిధంగా ఉద్యానవన శాఖ సిబ్బంది అనిత పూజ వీరు సబ్సిడీ పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాల్ విజయ కుమార్, గ్లోరీ విజయ కుమార్, సిబ్బంది జాకబ్ జాన్సన్,వరదరాజులు, మణి,డి.చిన్నయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సు విజయవంతం చేయండి



**ఐరాల- సూర్య వాస్తవం:** తిరుపతిలో జరగనున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సు నవంబర్ 4న విజయవంతం కైసోమవారం పూతలపట్టు నియోజక వర్గం, ఐరాల మండలం, నాగంవాండ్లపల్లి మాదిగ వాడ లో ఎం ఎస్పి, ఎంఆర్పిఎస్, ముఖ్య నాయకులు సమావేశానికి హాజరై తగు సూచనలు చేశారు. ఎంఎస్పి, ఎంఆర్పిఎస్, ఇంద్రసేన, ముత్తుకూరు గోపాల్, పులియాలం ఉమాపతి, నీరుకొండ హరి, ఎన్. రవి కుమార్, కె. గణపతి ముఖ్య నాయకులతో సమీక్ష చేసి, వర్క్ డివిజన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో గ్రామం లో జి. చంద్రమౌళి, టి. వెంకటస్వామి, ఎన్. వెంకటాద్రి, ఏ. పెద్ద బుజ్జీ, ఎన్. శివ, టి. లక్ష్మి, పి కృష్ణయ్య, పి మునెమ్మ, ఎన్. ఆదెమ్మ, ఎన్. చిన్నబ్బ, ఎన్.శేకుంతల, వి.గోపి, పి.సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష చెల్లించి టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న మోతుకూరి

**ఐరాల- సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందుటకు లక్ష రూపాయిలు చెల్లించి సోమవారం నమోదు చేసుకు న్నారు. అలాగే 100 రూపాయలు కట్టి కూడా సభ్యత్వం పొందవచ్చుని, దీనిపై ఇన్సూరెన్స్ పాలసీలు కూడా కార్యకర్తకు లభిస్తాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని మోతుకూరు సోమశేఖర్ నాయుడు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త విధిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ఈ అవకాశం కల్పించినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.





## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీదారుల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ బి.పుల్లయ్య, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో తొమ్మిది వినతులు



**చిత్తూరు- సూర్య వాస్తవం :** నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో తొమ్మిది ఫిర్యాదులు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగర ప్రజలు అర్జీలు సమర్పించారు. అర్జీల పరిష్కారంపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో కమిషనర్ చర్చించారు. ఫిర్యాదులు, వినతులకు సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. అనంతరం గత వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ –4, ప్రజారోగ్య విభాగం –3, టౌన్ ప్లానింగ్ –2, మెప్మా –1 చొప్పున మొత్తం 9 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, వైసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీవో భవానిని కలిసిన తహశీల్దార్, మండల సర్వేయర్



**బంగారుపాళ్యం – సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా, పలమనేరు ఆర్డిఓ భవాని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కారణంగా, బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్, మండల సర్వేయర్ లావణ్య పలమనేరు ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీవో భవానిని కలసి బొకే అందజేసి శాలువా కప్పి అభినందించారు. బంగారుపాలెం మండలంలో మేజర్ సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తానని ఆమె వివరించారు. బంగారుపాలెం మండల పరిధిలో గతంలో పరిష్కారం కానటువంటి సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసినట్లు ఆర్డీవో భవానికి బంగారుపాళ్యం తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి రీ సర్వేల్లో కూడా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆర్డీవో భవానికి తెలియ చేశారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు



**శాంతిపురం – సూర్య వాస్తవం :** రాళ్ళబూదుగూరు సచివాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి సాధిక్ ఆలీ ఆధ్వర్యంలో దసరా పూజలు ఘనంగా నిర్వహించారు. పూజాది కార్యక్రమం అనంతరం సఫాయి కార్మికులు నటరాజు, ఆనంద,మరియు ఇతర సిబ్బందికి సర్పంచ్ లక్ష్మి మురుగేష్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమంలో సఫాయి కార్మికుల సేవలు ఎంతో కీలకం అని వారికి నూతన వస్త్రాలు అందజేసి అభినందించారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆర్.ఎస్ మణి,నవ్యశ్రీ కుమార్, జయరాజు, బసవరాజు, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, నారాయణ, మురళి, సుల్తాన్, పురుషోత్తం, పంచాయతివార్డు సభ్యులు, రామన్న, వాజిద్, చంద్రకళ సురేష్, పూజా హారతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో సోమవారం రోజున హనుమాన్ థియేటర్ యజమాని ఎల్ వి నాగేష్ కుమారుడు వినయ్ కుమార్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ టీడీపీ శ్రేణులతో కలిసి కోగటం ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ ఎం హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, మాజీ కౌన్సిలర్, యూనిట్ ఇంచార్జి వై.యు. రామాంజనేయులు,గుత్తి పట్టణ మాజీ కన్వీనర్ రవి శంకర్ గౌడ్,నాగరాజు,3వ వార్డు సూరి,మాజీ కౌన్సిలర్ రంగనాయకులు,9వార్డు బూత్ ఇంచార్జి శివ, శివ రెడ్డి,మస్తాన్,యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**పామిడి -సూర్య వాస్తవం :** మాదక ద్రవ్యాల వినియోగం అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయులు రామ్ కుమార్ ఆధ్వర్యం లో టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు, గంజాయి, డగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, కదలికలపై, చెడు మార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ, మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని, భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా, అమ్మినా, సేవించినా చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు పామిడి సీఐ తెలియజేశారు.

# 60 వసారి రక్తదానం చేసిన ఉమర్ ఫారూఖ్ ఖాన్



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ లోపోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది హిందూపురం డిఎస్పీ.మహేష్.వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు ఈ కార్యక్రమం నిర్వహించారు సామాజిక సేవా సంఘాలు పోలీసులు రక్తదానం చేశారు విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ 60 వసారి రక్తదానం చేశారు మౌలానా ఉస్మాన్ ఘనీ .నాజిమ్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం నాయకులు కూడా రక్తదానం చేశారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం నాడు రక్తదానం చేయడం విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించటం ఆనందదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ .చోటు. ముజ్జు తదితరులు పాల్గొన్నారు

# శింగనమలలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలి



**నార్పల - సూర్య వాస్తవం:** శింగనమల నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటుచేసి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలని శివకృష్ణ ట్రస్టు చైర్మన్ శివకృష్ణ చౌదరి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని సోమవారం విజయవాడలోని ఆయన ఛాంబర్ లో తెలుగుదేశంపార్టీ నాయకులు, తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు బొందలవాడ శివకృష్ణచౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఆయన శింగనమల నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నెలకొల్పడం వల్ల యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహించాలన్నారు. మహిళల స్వయం ఉపాధి కల్పన కోసం డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేయాలన్నారు. ప్రవాస భారతీయులు వల్ల ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడుల పెట్టించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే పలు అంశాలపై ఆయన మంత్రి తో చర్చించారు.

# ప్రజల ప్రాణాలను నిలబెట్టడం పోలీసుల కర్తవ్యం

## - జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరం





**అనంతపురం- సూర్య వాస్తవం:** ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాళ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..... పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ అక్టోబర్ 21 నుండీ 31 వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవారు చేపట్టామన్నారు. ఇప్పటికే పోలీసుల దైనందిన సేవలలో భాగంగా వినియోగించే ఆయుధాలు, పరికరాలను



ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన చేశామన్నారు. రక్తదాన కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు. ఈనేపథ్యంలో రక్తదానం చేయడంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 162 మంది రక్తదానం చేశారు. వీరిలో సి.ఐ లు ధరణి కిశోర్, క్రాంతికుమార్, శ్రీకాంత్ , కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్ , ఆర్ ఐ రెడ్డెప్ప లు రక్తదానం చేశారు. అంతేకాకుండా... సివిల్, ఏ.ఆర్ , స్పెషల్ పార్టీ మరియు హోంగార్డులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిశోర్, డాక్టర్ రామస్వామి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, సి.ఐ లు ధరణికిశోర్, క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్, శాంతిలాల్, శేఖర్, రఘుప్రసాద్, హరినాథ్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఎస్సైలు వెంకట కృష్ణ, శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్, వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసు, హోంగార్డుల కుటుంబాలకు రూ. 2.30 లక్షలు అందజేత**

గడచిన ఏడాది కాలంలో... విధి నిర్వహణలో మృతి చెందిన 11 మంది పోలీసులు, హోంగార్డుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 2.30 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. వీరిలో 08 మంది పోలీసు కుటుంబాలు... ముగ్గురు హోంగార్డుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం**

హిందూపురం టౌన్ నందు ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా కార్యక్రమం చేశారు. డిప్యూటీ తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అయినా స్పందించకపోతే నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా జరగబోయే టువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాలు ధరలు కనుగొనంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపజేసేలా చూడాలని అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వచ్చే విధంగా చూడాలని ఈ అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు తరుణ్ పవన్ హాసేన్ హుస్సేన్ ఆఫ్రిద్ మూర్తి అనుదీప్ మంజునాథ్ రంగనాథ్ భూతరాజు సంతోష్ రఘు కిరణ్ సురేష్ సుదర్శన్ తిప్పేస్వామి వినయ్ రోహిత్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**పామిడి -సూర్య వాస్తవం:** గుంతకల్లు పట్టణమునందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నిగుంతకల్లుశాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్లు నియోజకవర్గం లోని పలు సమస్యల గురించి కలెక్టర్ కి వివరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో తారు రోడ్డు మట్టి రోడ్లు బిటి రోడ్లు మొదలగునవి వేసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరాము అని తెలిపారు అదేవిధంగా స్పందించిన కలెక్టర్ గుంతకల్లు నియోజకవర్గంని అభివృద్ధి బాటలోనడిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా గత కొద్ది రోజులుగా మీడియాలో తెలిసో తెలియకో తన గురించి చెడు వార్త ప్రచురిస్తున్నారని దాని గురించి పూర్తి వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాలని మీడియా మిత్రులను కోరారు ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 2019లోనే ఆక్రమణకు గురైన స్థలాలను ఇప్పుడు మేము ఎలా కబ్జా చేస్తామని ప్రశ్నించారు ఒక్క స్థలం మీదఎంతో మంది పేర్లు రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయని అర్హులైన వాటికి ఇప్పిస్తామని చెప్పడం జరిగిందని గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈఈడీఏపీ చైర్మన్ దీపక్ రెడ్డిని కలిసిన శివకృష్ణ చౌదరి



**నార్పల - సూర్య వాస్తవం:**

రాష్ట్ర ఉపాధి కల్పన,సమాజ అభివృద్ధి చైర్మన్ దీపక్ రెడ్డిని సోమవారం తెలుగు సాంకేతిక నిపుణుల విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు బొందలవాడ శివకృష్ణ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా శింగనమల నియోజకవర్గంలో వలసలు, నిరుద్యోగతని రూపుమాపేలా తయారు చేసిన ప్రణాళికలపై ఆయన ఛైర్మెన్ దీపక్ రెడ్డితో చర్చించారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి : తులసి రెడ్డి





**తంగేడు పల్లి-సూర్య వాస్తవం :** ఉల్లి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని రాజ్య సభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేసారు. కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గం , తంగేడు పల్లి గ్రామం ,ప్రకృతి నగర్ వద్ద ఉల్లిగడ్డ రైతులను సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతులు ఎకరాకు లక్ష రూపాయలనుండి లక్షా ఇరవై వేల వరకు ఖర్చు చేశారని, పంటకూడా బాగానే పండిందని ,దురదృష్ట వశాత్తూ కొనే నాథుడే లేడన్నారు.పచ్చి సరుకు కాబట్టి నిల్వ చేసుకునే అవకాశాలు లేవనీ ఏమి చేయాలో దిక్కుతోచక రైతులు లబోదిబో మంటున్నారు అన్నారు.ప్రభుత్వం తక్షణం రంగంలోకి దిగి క్వింటాలుకు రూ 3000 ల చొప్పున రైతుల వద్ద నుండి ఉల్లి గడ్డలు కొనాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేసారు.లేకుంటే ఉల్లి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,జిల్లా మార్క్ ఫెడ్ అధికారులతో తులసి రెడ్డి మాట్లాడారు. ఉల్లి రైతులు శ్రీయుతులు కే.రామచంద్ర, పి.బాల గంగి రెడ్డి, ఆర్.రామకృష్ణా రెడ్డి, యస్.రాజశేఖరరెడ్డి, ఎన్.హరి, కే.కిట్టయ్య, ఆర్.హరి తమ గోడును కాంగ్రెస్ నాయకులకు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డితో పాటు సుబ్రమణ్యం,రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమయ్య, వేమా రాజా, బాలం సుబ్బరాయుడు, మహబూబ్ బాషా, వెంకటేశు, బద్రి, రాజు, అయిచర్ రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌పై అదనపు చార్జీలు బంద్ చేయాలి

**- సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్**




**డోన్ -సూర్య వాస్తవం :** 2022-23 సంవత్సరానికి సంబంధించి వినియోగించిన విద్యుత్ పై అదనపు చార్జీలు బంధు చేయాలని సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ సీపీఎం పార్టీ శాఖ మహాసభ శా కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సిపిఎం పార్టీ నాయకులు టి. శివరాం,రామాంజనేయులు, నాగమద్దయ్య మాట్లాడుతూ 2022- 23 సంవత్సరానికి వినియోగించు కున్న విద్యుత్ పై అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్ పి పి సి ఎ) రూ.7,200 కోట్ల భారం మోపుతూ విద్యుత్ నియంత్రణ మండలి( రెగ్యులేటరీ కమిషన్) బహిరంగ ప్రకటన విడుదల చేసిందన్నారు. సీపీడీసీఎల్ యూనిట్ కు రూ.3.27,1.50, 1. 47, 0. 45 పైసలు ఒక్కొక్క త్రైమా సికానికి వసూలు చేయడానికి ప్రతిపాదనలు పెట్టారన్నారు.

ఎస్ పి డీసీల్ రూ"1. 92 ,1.43 ,0. 82,0.03 పైసలు ఈపీడీసీల్ రూ" 2.07,1. 39 ,1.16, 0.38 పైసలు ఒక్కొక్క త్రైమాసికానికి వసూలు చేయటానికి ప్రతిపాదనలు పెట్టారన్నారు. ఇప్పటికే మూడు రకాల సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ప్రజలకు మాట ఇచ్చిందని, వంద రోజుల ప్రభుత్వం మంచి ప్రభుత్వంగా అభివర్ణించుకుంటూ,భారాలు మోపడం, మాట తప్పడం తగదన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఈ సర్దుబాటు చార్జీలను కప్పిపెట్టింది నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వ హాయంలో ఈ భారాల ప్రతిపాదనలను ముందుకు తెస్తు ప్రజల మీద భారాలు మోపటానికి రంగం సిద్ధమైంద న్నారు. గతంలో వైసిపి హయాంలోనూ 2014 -19 లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వినియోగించుకున్న విద్యుత్ పై సర్దుబాటు చార్జీల భారాన్ని మోపారు. ఆనాడు తెలుగుదేశం వ్యతిరేకించింది నేడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు దసరా,దీపావళి పండుగ కానుకగా ఈ భారాన్ని పాలకులు మోపుతున్నారా?ఇప్పటికే విద్యుత్ భారాలు వినియోగదారులపై ఎక్కువగా ఉంది కార్పొరేట్ కంపెనీల దోపిడీ, ప్రభుత్వాలు, అధికారుల అవినీతి ఫలితంగా విద్యుత్ వ్యయం పెరుగుతున్న దన్నారు. దీనికి రెండు కోట్ల మంది వినియోగదారులను బలి చేయటం సరికాదు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వా ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రతి నెల సర్దుబాటు చార్జీల భారాన్ని వసూలు చేస్తున్నారు.మళ్ళీ అదనంగా ఈ భారాలు మోపటం దారుణం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే ఈ సర్దుబాటు చార్జీల ప్రతిపాదికా విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. నియంత్రణ మండలి పేరుతో భారాలను మోపితే సహించం సర్దుబాటు చార్జీల భారాన్నిఉపసంహరించకపోతే సిపిఎం పార్టీగా ఉద్యమం సాగిస్తామన్నారు. అనంతరం నూతన సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా వెంకటేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో రాయుడు, అల్లబకాష్, కిరణ్ కుమార్, రామకృష్ణ, నాగేశ్వర రావు, కృష్ణయ్య, డనెల్, ప్రతాప్, గిరిధర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు







**డోన్- సూర్య వాస్తవం:** సోమవారం రోజున అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాలుగో స్థానంలో ఉంది. ఇంకా భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టి రాష్ట్రంలోనే మొదటి స్థానంలోకి కళ్యాణదుర్గం నియోజకవర్గం నిలబెడతామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎన్నికల పరిశీలకులు వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే బలం అన్నారు. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తల పైన వైసీపీ నేతలు బూత్ లోకి వచ్చి కొడుతున్న కార్యకర్తలు అలానే నిలబడి పార్టీని భారీ మెజారిటీ తో గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయ డం జరిగిందని గుర్తుచేశారు.. అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకుని సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా, అంతిమ క్రియలకు 10,000 అందించడం జరుగుతుంది. చనిపోయిన కార్యకర్త పిల్లలకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉచిత విద్య, పార్టీ కార్యకర్త కుటుంబానికి విద్యా, వైద్యం, ఉపాధి కొరకు పార్టీ సంక్షేమ విభాగం అన్నివేళల పనిచేస్తుంది. విదేశీ విద్య ద్వారా 180 మంది విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. పార్టీ స్కిల్ డెవలప్మెంట్ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా 2437 మందికి వివిధ సంస్థలలో ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందని తెలి యజేస్తూ, మరెన్నో అవకాశాలు తెలుగుదేశం పార్టీ మును ముందు కల్పిస్తుందని తెలియజేశారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలి

**- ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి**



**డోన్ -సూర్య వాస్తవం:**
కర్నూలు జిల్లాలో ఉండే కార్పొరేట్ ప్రవేటు పాఠశాలలో చదువు తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీని అందించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు హుసేన్, జిల్లా కన్వీనర్ నాగేంద్ర నగర కార్యదర్శి శివ కుమార్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు సోమవారం వినతిని అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో చాలా జిల్లాలో జిల్లా కలెక్టర్ల ఆదేశానుసారం 50 శాతం రాయితీ అందిస్తున్నారని కర్నూలు జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు అందించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్ )ఆధ్వర్యంలో ఆయా జిల్లా కలెక్టర్లను కలిసి వినతిని అందిస్తున్నా మన్నారు. దాదాపు అన్ని జిల్లాలో 50 శాతం రాయితీ అందించేలా కలెక్టర్లు డిఇఓ లకు అదేశాలు ఇచ్చారన్నారు. పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ ,చిత్తూరు, కాకినాడ ,ప్రకాశం,జిల్లాలో ఇప్పటిక 50 శాతం ఫీజు రాయితీ అందిస్తూ ఆదేశించార న్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో ఉండే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ అందించేలా తమరు చర్యలు తీసుకోవాలని విద్య శాఖ అధికారులకు ఆదేశం చాలని ఏపీడబ్ల్యూ జేఎఫ్గా విజ్ఞప్తి చేశామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ తగినచర్యలు తీసుకునేలా సమాచార శాఖ డి.డి. జయమ్మకు రెఫర్ చేస్తూ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, నాయకులు బ్రహ్మయ్య, శివ శంకర్, ఎర్రమల, దామోదర్, సుందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి కానుకగా మహిళలకు దీపం పథకం



**ప్యాపిలి - సూర్య వాస్తవం :** డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్యాపిలీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేసి ప్యాపిలీ ని నెంబర్ వన్ స్థానానికి తీసుకురావలని రావాలని పిలుపునిచ్చారు అలాగే దీపావళి కానుకగా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను మహిళలకు తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సందర్భంగా మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేసినారు. వైసీపీ పార్టీ వారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చూసి నేర్చుకొండి అనవసర విమర్శలు మానుకోండి.

# జోనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల



**డోన్-సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో సాంకేతిక రంగంలో చోటు చేసుకున్న నూతన విధానాలను ఉపయోగించుకుంటూ విద్యార్థులు రాణించాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న గురుకుల పాఠశాలలో నేడు సోమవారం ప్యూరుటన్ జోనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ఫెయిర్లో ప్రదర్శించిన పరికరాలను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిఖాకు హాజరైన టీడీపీ యువ నాయకులు



**డోన్- సూర్య వాస్తవం :** సోమవారం రోజున డోన్ పట్టణంలో అలిపీరా మందిరం నందు ఐటిడిపి నాయకులు బి ఎడ్ భాష గారి పిలుపుమేరకు "నిఖా కు" హాజరైన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ మిడియా ఇన్‌చార్జ్‌ను కలసిన మన్నె సుబ్బారెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం:** సోమవారం రోజున విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.జె.పి మిడియా ఇంచార్జ్ పాతురి నాగభూషణంను వారి ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన కెపి నరసింహులు



**డోన్ -సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి నూతన ఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టిన కె.పి.నరసింహులు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయప్రకాశ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా వారి ఆపేసినందుకు కలవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన కేపి నరసింహులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నుంచి బదిలీపై డోన్ సబ్ డివిజన్ సోమవారం కార్యాలయానికి వచ్చారు. ఎమ్మార్వో నాగమణి, సర్వేయర్లు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# ఏపిఎస్ఎస్ డిసిఎల్ చైర్మన్‌ను కలసిన అడ్వకేట్ అబిదా



**డోన్ -సూర్య వాస్తవం:**
సోమవారం రోజున విజయవాడ, ప్రసాదంపాడు లోని ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని వారి ఛాంబర్ నందు హైకోర్టు అడ్వకేట్ అబిదా పచ్చని వృక్షమిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ర్యాగింగ్ విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేస్తుంది

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం మెడికల్ కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ నివారణ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ పాల్గొని, విద్యార్థులకు కొన్ని అమూల్యమైన సూచనలు చేశారు....ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..... మెడికల్ కళాశాలలో చదివే అవకాశం అందరికీ రాదు. మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్ణయించుకునే సోపానంగా మార్చుకోవాలని అన్నారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరికి చక్కటి భవిష్యత్తును ఈ కళాశాలలో నాంది పలుకుతుందని, క్రమశిక్షణతో చదివి రేపటి రోజు ఎలా ఉండాలని పునాది ఇక్కడే వేసుకోవచ్చు అన్నారు. ర్యాగింగ్ అనేది మహా భూతమని, ఇది విద్యార్థుల భవిష్యత్తునే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను కూడా నాశనం చేస్తుందని, అంతేకాకుండా క్రిమినల్ చర్యలవైపు వెళ్లే విధంగా చేసి భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందని అన్నారు.ర్యాగింగ్ నిరోధించడంలో అందరూ కూడా బాధ్యత వహించాలి. ర్యాగింగ్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చట్టం లో ఉన్న శిక్షల గురించి తెలియజేస్తూ నోటీసు బోర్డులను కళాశాల వారు ఏర్పాటు చేయాలన్నారు.సీనియర్లు జూనియర్లను సాటి వ్యక్తిగా సోదరభావంతో ముఖ పరిచయం చేసుకుంటూ వారి ఆత్మ గౌరవానికి భంగం కలగకుండా సహృధ్భావంతో ప్రవర్తించాలని అప్పుడే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ర్యాగింగ్ నిర్మూలన కొరకు పోస్టర్లు మరియు బ్యానర్లు ఏర్పాటుచేసి కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నామని ఎక్కడైనా ర్యాగింగ్ వంటి అసాంఘిక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే డైల్ 112/ యాంటీ ర్యాగింగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800-180-5522/ %ఖ+జ% పోర్టల్ ద్వారా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ర్యాగింగ్ సంబంధిత ఏ సమస్య ఉన్న వెంటనే యాజమాన్యానికి పోలీసులకు తెలియజేయాలని ర్యాగింగ్ రహిత లక్ష్యంగా మనమందరం ముందుకు వెళ్లాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.చివరగా "యాంటీ - ర్యాగింగ్ ప్లెడ్జ్" నూ విద్యార్థులు అందరి చేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి %ు% జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ శివప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, ఫోరెన్సిక్ హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వంతో టీడీపీ కుటుంబ సభ్యులకు భరోసా



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** టిడిపి అధినాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి కుటుంబ సభ్యులకు భరోసా కలిగిస్తుందని హిందూపురం టిడిపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జే వీ అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం హిందూపురం మున్సిపాలిటీ 4 వ వార్డ్ లో త్యాగరాజునగర్ లో రామాలయం దగ్గర జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ డీ పీ సీనియర్ నాయకులు జే వీ అనిల్ కుమార్ పట్టణ అధ్యక్షులు డీ ఈ రమేష్ అమర్, హాజరై నారు,150 మంది కి సభ్యత్వం నమోదు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ లేని విధంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారని సభ్యత్వం తీసుకున్న వారికి ఎంతగానో లాభాలు ఉన్నాయన్నారు, జిల్లాలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం విస్తృతంగా సాగుతుంద న్నారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ఇటు పార్టీ పరంగా అటు ప్రభుత్వ పరంగా ఎంతగానో ఉపయోగలు ఉన్నాయన్నారు. సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదవశాత్తు మృతి చెందిన అట్టివారికి ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని టిడిపి నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు మల్లికార్జున క్లస్టర్ ఇంచార్జ్ అమర్ 4వ వార్డ్ సీనియర్ నాయకులు రమణ యువ నాయకుడు కలీం మరియు షరీఫ్ సవిత మహర్షి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బీ ఎన్ మూర్తి వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు జాయింట్ సెక్రెటరీ ఎ శ్రీనివాసులు బూత్ ఇన్చార్జ్ శ్రీధర్ లీలమ్మ భాష బద్రి జనార్ధన్ వెంకటేష తదితరులు పాల్గొన్నారు.




# నూతన ఆర్టీసీ బస్సులు ప్రారభించిన మంత్రి సవితమ్మ

**పెనుకొండ - సూర్యవాస్తవం :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద నూతన రెండు ఆర్టీసీ బస్సులను మంత్రి సవితమ్మ సోమవారం ప్రారంభించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పది లక్షల కోట్లు అప్పు చేసినా, మౌలిక వసతులు కోసం రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. రోజు లక్షల మందిని చేరవేసే ఆర్టీసీలో కొత్త బస్సులు అనేవి కొనకుండా వదిలేసారు.కూటమి ప్రభుత్వం రాగానే, ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బం దులు లేని ప్రయాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తం గా 400 కొత్త ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసారని వివరించారు. పెనుకొండ డిపోకు రెండు కొత్త బస్సులు రాగా... ఒక బస్సు పెనుకొండ నుండి తిరుపతికి, మరొక బస్సు పెను కొండ నుండి కర్నూలుకు తిరుగుతాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సదు పాయం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించారు. ఆర్టీసీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## శబరిమలకు పాదయాత్రలో గురుస్వాములు

**పత్తికొండ - సూర్య వాస్తవం:** ఆదోని నుండి శబరిమల16వ సారి పాదయాత్ర చేశారు. గురుస్వామి శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమై అనంతపురం, బెంగుళూరుమీదుగా సెలమ్, డిండిగల్,, తేని, కుంబ్లీ, పులిమేడ్ మీదుగా, నెలరోజులు లో శబరిమల సన్నిధానం చేరుకుంటామని తెలిపారు. ఈ యాత్రలో, స్వాములు, పంపారెడ్డి స్వామి, మల్లి స్వామి, ప్రహల్లాద స్వామి, రంగన్నస్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి ఇంకా మొత్తం 15 మంది స్వాములు ఈ పాదయాత్ర లో బయలుదేరారు.



# "బాలికల భద్రత సామాజిక బాధ్యత"



**గుంతకల్లు - సూర్యవాస్తవం :** కంబదూరు మండలం పాల్లురు గ్రామంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికల భద్రత సామాజిక బాధ్యత" అనే కార్యక్రమం ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ విచ్చేశారు. వనజ అక్కమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు లేని మండలముగా కంబదూరు మండలాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలుపుతూ అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని మీకు ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి తెలపవచ్చును అని తెలుపుతూ తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి మరియు లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం, 2012 కుడా వర్తిస్తుందని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసినారు. ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముఖ్యంగా 1.జీవించే హక్కు 2.అభివృద్ధి చెందే హక్కు 3.రక్షణ పొందే హక్కు 4.పాల్గొనే హక్కు లకు భంగం వాటిల్ల కుండా ముందస్తు చర్యగా కార్యక్రమాలు చేస్తున్నదని తెలుపుతూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని అలాగే అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవి, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, మహిళా పోలీసు ఇందిరా యాదవ్, అంగన్వాడి కార్యకర్తలు రజని, కళావతి, మానసవీణ, సిద్దమ్మ, హనుమక్క, నిర్మల, లావణ్య మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# పలాసలో మెప్మా బజారు



**పలాస - సూర్య వాస్తవం:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి చెందిన మెప్మా ఆధ్వర్యం లో వారి స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువు లతో సోమవారం "మెప్మ అర్బన్ మార్కెట్" ను కాశీబుగ్గ సంత మైదానంలో కమిషనర్ నడిపేన రామారావు మరియు టి.ఎల్.ఎఫ్. అధ్యక్షులు టి.రాజ్యలక్ష్మి, కార్యదర్శి సునీత రాణి, ఉపాధ్యక్షురాలు జగదాంబ, సి.ఎమ్.ఎమ్. మోహన్ లతో కలసి ప్రారంభించారు. ఈ బజారులో సభ్యులు స్వయంగా తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి ప్రజలకు అందు బాటులో ఉంచడం ద్వారా సంఘాలను మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నించడం అభినంద నీయమని, అయితే ఈ వస్తువులను ప్రజలకు చేరేటట్లు కృషి చేయాలని అలాగే అంతర్జాలంలో కూడా మన వ్యాపారాలు జరిగేటట్లు చూడాలని కోరారు. పలాస నియోజకవర్గ శాసన సభ్యులు గౌతు శిరీష, పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు సహకారంతో శాశ్వత ప్రాతిపదికన పట్టణంలో డ్వాక్రా బజార్‌ను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.

# తిరుపతి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

**- భద్రత చర్యలను పరిశీలించిన రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ**



**తిరుపతి -సూర్య వాస్తవం :** తిరుపతి రైల్వే స్టేషన్‌లో దీపావళి పండుగ సందర్భంగా భక్తుల రద్దీ అధికమైంది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రైల్వే అధికారుల రద్దీ నియంత్రిస్తున్నారు. తొక్కిసలాట జరగకుండా పిల్లలను మహిళలను రైలు బోగీలో ఎక్కించుటకు సహాయం అందిస్తున్నారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసు కమర్షియల్ అధికారులకు స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ దిశానిర్దేశం చేశారు. దగ్గరుండి ప్రయాణికులను రైలులో ఎక్కిస్తూ రైల్వే సిబ్బంది సాయపడుతున్నారు. 27వ తేది నుంచి దీపావళి తరువాత వరకు ప్రయాణికులు రద్దీ అధికంగా ఉంటుందని అంచనా చేసేమన్నారు. రద్దీ రైలకు అదనపు జనరల్ బోగీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సబ్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, జగన్ మోహన్ చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్, వెంకటరమణ చీఫ్ బుకింగ్ సూపర్‌వైజర్, ఆర్పీఎఫ్ సిబ్బంది, జీఆర్పీ సిబ్బంది, టికెట్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని స్థానిక చంద్రబాబు నాయుడు కొట్టాల లో ఉన్న బెల్టు దుకాణంలో అక్రమం గా విక్రయిస్తుండగా తనిఖీలు నిర్వ హించి మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నామని నాలుగవ పట్టణ సీఐ కే. సాయినాథ్ తెలిపారు. తలారి హరీష్ అలియాస్ హరి అనే వ్యక్తి అక్రమంగా విక్రయిస్తున్న 25 మద్యం బాటిల్లని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఆయన మీడి యాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా అక్రమ మద్యం షాపులు నిర్వహించిన అనుమతి లేని ప్రాంతంలో మద్యపాన జీవనం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నెట్టికంటుని అంజన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**గుంతకల్లు - సూర్య వాస్తవం:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానమును సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించారు. ఆయన దేవస్థానం కు చేరుకోగా ఆలయ అధికార లు పర్యవేక్షణలో వేద పండితులు అర్చక బృందం సంయుక్తంగా ఆలయ సాంప్రదాయ బద్దంగా స్వాగతించారు .తదుపరి ఆయనను శ్రీవారి మూల వరుల ను దర్శించడం లో భాగంగా ప్రాకార ప్రదక్షిణలు నిర్వహించి శ్రీవారిని దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. తదుపరి దేవాలయం సాంప్రదాయ బద్దంగా శ్రీవారి కానుకలుగా శేష వస్త్రం తో సత్కరించి శ్రీ వారి ప్రసాదాలను అందజేశారు.

# మోటార్ల వైర్ల చోరీపై ఫిర్యాదు



**మైదుకూరు – సూర్య వాస్తవం:** కడప జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలలో గత రెండు నెలలుగా స్టాటర్ల, మోటర్ల వైర్ల దొంగల నుండి దోపిడికి గురవుతున్న రైతులను ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ చొక్కము. సంజీవ రాయుడు ఆధ్వర్యంలో రైతు సేవా సమితి నాయకత్వం రైతులతో కలిసి మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ మాట్లాడుతూ గత శుక్రవారం రాత్రి దువ్వూరు మండలంలోని గుడిపాడు చల్లబసయా పల్లి, మనే రాంపల్లి, నీలాపురం, మూడిళ్లపల్లి గ్రామాలలో ఒకే రోజు రాత్రి 4 0 నుండి 50 మంది రైతుల వైరు చోరీకి గురైంది ప్రతి రైతుకు స్టా టర్ నుండి మోటర్కు 2000 వేల రూపాయల నుండి 3000 వరకు ఖర్చు అవుతుందని ఇటువంటి పరిస్థితిలో సంవత్సరంలో రెండు నుండి మూడుసార్లు వైరు దోపిడీకి గురైతే రైతును ఆదుకునే వారు ఎవరని ఇప్పటికే రైతు పకృతి వైపరీత్యాల వల్ల వర్షం ఎక్కువ, తక్కువ వల్ల పంటలు సరిగా పండగ నష్టపోతా ఉన్నాడని అలాగే పంటలు బాగా పండిన పంట చేతికి వచ్చిన సమయంలోపంటకు సరైన ధర లేక రైతు పెట్టుబడులు కూడా రాక నష్టపోతున్నాడని ఇటువంటి పరిస్థితుల్లో రైతులను వైరు దోపిడి దొంగలు స్టాటరు వెళ్ళుదోపిడి చేసి ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్నను నష్టపరచడం దారుణమని వెంటనే పోలీస్ శాఖ వారు దోపిడీ దొంగలను అరెస్టు చేసి రైతులను ఆదుకోవాలి అని రైతు సేవా సమితి నాయకత్వం మైదుకూరు డిఎస్పికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవి రమణ తో పాటు చొక్క ము సంజీవ రాయుడు, ఎల్లయ్య, డి ఆర్ సుబ్బరాయుడు, చొక్కము. నారాయణ, మిద్దె.వెంకటేష్, మూలే.రామాంజనేయరెడ్డి, అభివృద్ధి మండలి నాయకులు గంజికుంట నాగరాజు, కోటయ్య గురప్ప, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణ దాతలవ్వండి





**సిద్దవటం – సూర్యవాస్తవం:**
రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలని ఇంచార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప పోలీసులకు పిలుపు నిచ్చారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11 వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలు 2024 లో భాగంగా కళ్యాణ మండపములో బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమాండెంట్ మాట్లాడుతూ పోలీసులు దేశ, రాష్ట్ర ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. వైద్యులు కేసుల్లో బిజీగా ఉన్నప్పటికీ పోలీసులు వస్తూనే వారికి వైద్యసేవలు చేసి పంపిస్తుండడం హర్షణీయమన్నారు. వైద్య శిబిర కార్యక్రమానికి, బెటాలియన్ యూనిట్ వైద్యాధికారిణి దివ్య రాణి, డాక్టర్ ఎల్.ఆనంద్ (ఆర్థోపెడిక్), డాక్టర్ డి. మురళీ క్రిష్ణ (పిడియాట్రీషియన్), డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, (డెంటిస్ట్), డాక్టర్ చరిష్మా, గైనకాలజిస్ట్, డాక్టర్ యోగ్య, ఆప్తమాలోజిస్ట్, డాక్టర్ రాజేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్, రిమ్స్, కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి బృందం, డాక్టర్లు హాజరయ్యారు. దాదాపు 189 మంది అధికారులు, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు, బెటాలియన్ చుట్టూ పక్కల గ్రామ ప్రజలకు, చిన్నపిల్లకు, వృద్ధులకు వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే రక్తదాన కార్యక్రమం నిర్వహించగా పోలీస్ సిబ్బంది 29 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఏం. థియోఫిలాస, యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్య రాణి, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐలు, యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 7296 మందికి పింఛన్ల పంపిణీకి సిద్ధం



**దువ్వూరు – సూర్య వాస్తవం:** దువ్వూరు మండల పరిధి లోని 15 సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాలలో 7,296 మందికి పింఛన్లు పంపిణీ చేసున్నట్లు తెలిపారు. ఈ మేరకు పింఛన్ సొమ్ము మొత్తం 3,05,55,000 రూపాయలు మంజూరైనట్లు ఎంపీడీవో సి. రామకృష్ణ తెలిపారు. సోమవారం ఎంపీడీవో రామకృష్ణ తన కార్యాలయంలో మండలంలోని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకున్ నవంబర్ ఒకటో తేదీన ఉదయం ఐదు గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేయునట్లు తెలిపారు.మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు సచివాలయ సిబ్బంది నవంబర్ ఒకటవ తేదీన ఉదయం 5 గంటల నుంచి ఇంటింటికి వెళ్లిపింఛన్లుపంపిణీ చేయాలని ఎంపీడీవో సూచించారు. బుధవారం నగదును డ్రా చేసి సచివాలయ సిబ్బందికి అందజేయున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలో గాను 7,296 మంది పింఛన్దారులు ఉన్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి మండలంలోని సచివాలయ 110 మంది పింఛన్లు అందజేస్తారని ఎంపీడీవో తెలిపారు. ఈఓ పిఆర్ డిహరికృష్ణ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ



**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరు మండలం యన్.యర్రబల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల యన్. యర్రబల్లి, గంగాయ పల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో "విద్యా జ్యోతి" కార్యక్రమంలో భాగంగాపలకలు, బలపాలు, రాత పుస్తకాలు, పెన్నులు పెన్సిల్స్, రబ్బర్లు, మెండర్లు మొదలగు విద్యాసామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూవిద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి గురువులు చెప్పిన పాటలను శ్రద్ధగా విని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అమ్మ సేవాసమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు సేవాభావం అలవర్చుకోని గొప్ప చదువు చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర మాట్లాడుతూ ఉచితంగా పంపిణీ చేసిన విద్యాసామాగ్రిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పద్మజ, వీర భారతి, పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో రెడ్యం సోదరులు



**మైదుకూరు – సూర్య వాస్తవం:** కడప నగరం, కె. ఎస్. ఆర్ కాలనీ, మాసాపేటకు చెందిన శ్రీమతి రాణువ రమా కిరణ్మయి – రాణువ వెంకట నాగార్జున రావుగార్ల జేష్ఠ పుత్రుడు, ఖాజిపేట ప్రముఖ రాజకీయ నేత కలసపాటి సత్యనారాయణరావు (ఖాజీపేట స్వామి) మనమడు చిఎవెంకట అగస్త్య, చి.ల.సౌ నాగరసజ్ఞల వివాహానంతర రిసెప్షన్, విందు వేడుకలు కడపనగరం, నెహ్రూ పార్కు ఎదురుగా ఉన్నా మయూర గార్డెనియాలో జరిగింది. 2.ఖాజీపేట మండలం, కూనవారిపల్లెకు చెందిన గోసుల ఎల్లారెడ్డి ఏకైక పుత్రిక చి.ల.సౌ. యశ్విత, చి.రాజమోహన్ రెడ్డిల వివాహం శనివారం రాత్రి జరిగింది. వివాహానంత విందు వదువు స్వగృహం కూన వారిపల్లెలో జరిగింది. వివాహానంతర విందు వేడుకల్లో వైఎస్సార్ సిపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్ నేత రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డిలు హాజరై వధూ వరులను ఆశీర్వదించారు.

## బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**- బ్యాంక్ మేనేజర్ సింగం రమణ**



**దువ్వూరు – సూర్య వాస్తవం:** మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం బ్యాంకు లావాదేవీల పై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దువ్వూరు శాఖ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును మెజీషియన్ల ద్వారా డిజిటల్ ఆర్థిక లావాదేవీలు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రజలకు అందించే సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును గొప్పగా చదువుకోవడం ఉన్నత స్థాయికి చేరుకోవాలని బ్యాంకు మేనేజర్ సింగం రమణ ఆకాంక్షించారు. అలాగే ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు విద్యా రుణాలు కూడా ఇస్తుందని తెలిపారు. అలాగే తక్కువ వడ్డీలతో రైతులకు, బంగారుపై, గృహాలకు, వ్యాపారస్తులకు, రుణాలు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అందిస్తుందని మేనేజర్ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ సాయి వెంకట దుర్గా, అసిస్టెంట్ మేనేజర్ అమూల్యరెడ్డి, క్యాషియర్ మేరీ విశాల, గ్రామ సర్పంచ్ జె.. చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ చంద్రశేఖర్, మెసెంజర్ ప్రతాప్ రెడ్డి, కిషోర్ కుమార్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన లింగాల వైసీపీ నాయకులు



**పులివెందుల – సూర్య వాస్తవం ప్రతినిధి:** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పెద్ద కుడాల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులను పులివెందుల టిడిపి ఇన్చార్జ్ రవి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో దేవిరెడ్డి నారాయణరెడ్డి దేవిరెడ్డి శివారెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, తాము కూడా ఆ పథకాలకు ఆకర్షింపబడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వంలో పేద ప్రజలు ఆనందంగా గడుపుతారని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని వారు కోరారు.

## శంకరాచార్య హై స్కూల్ పూర్వ విద్యార్థికి మెడిసిన్ సీటు

**- హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ మూలే రామ మోహన్ రెడ్డి**



**దువ్వూరు – సూర్యవాస్తవం:** దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామంలోని శ్రీ శంకరాచార్య హై స్కూల్ పూర్వ విద్యార్థి శ్రీపతి ప్రమోద్ కుమార్ (2019 బ్యాచ్) తండ్రి శ్రీపతి నరసింహా కేంద్ర ప్రభుత్వ నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించి కౌన్సిలర్ కోటాలో (ప్రభుత్వ సీటు) కర్నూలు లోని విశ్వభారతి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించినట్టు పాఠశాల కరస్పాండెంట్ మూలే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారము గుడిపాడు లోని పాఠశాలలో ఈ విద్యార్థికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన విద్యార్థి వైద్యుడిగా సీటు సంపాదించడంతో మండలంలోని మేధావులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కరెంటు షాక్ కొట్టి భవన కార్మికులకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** పెద్దమండ్యంలో భవన నిర్మాణం పనులు చేస్తున్న కార్మికులకు సోమవారం సాయంత్రం కరెంట్ షాక్ కొట్టిందని ఎస్సై పివి రమణ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పాపేపల్లి పంచాయతీ, టీ.తురకపల్లికి చెందిన భవన కార్మికుడు షేక్ నజీర్(40), అదే పంచాయతీ, గుడిసోని చెరువుకు చెందిన మరో కార్మికుడు పఠాన్ ఇమ్రాన్ (24) రోజు మాదిరిగానే సోమవారం పెద్దమండెంలో ఓ వ్యక్తికి భవన నిర్మాణం పనులు చేయడానికి వెళ్లారు. అక్కడ భవన నిర్మాణం పనులు చేస్తుండగా, మోల్డింగ్ కమ్మి మిద్దె పైకి ఎత్తే క్రమంలో పైనే వెళుతున్న 33కెవి విద్యుత్ లైనుకు కమ్మి తగిలి కరెంట్ షాక్ కొట్టి ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని ఎస్ఐ తెలిపారు. తీవ్రంగా గాయపడిన బాధితులను స్థానికులు 108 వాహనములు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. అయినా వారి ఆరోగ్యం కుదుట పడక పోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు రెఫర్ చేశారు. కుటుంబీకులు వెంటనే వారిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండా లోని అంశాలపై ప్రధానంగా చర్చ సాగుతుందని తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్స్, అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా రుద్ర హోమం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్రహోమం, సాయంత్రం శివ పార్వతుల కల్యాణము జరుగుతుందని ఆలయ ఈ.ఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## చెత్త సేకరణలో సిబ్బంది అలసత్వం వహించకండి




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** చెత్త సేకరణ లో సిబ్బంది అలసత్వం వహించరాదని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక గోపి రైస్ మిల్ రోడ్డులో డోర్ టూ డోర్ చెత్త సేకరణను పర్యవేక్షించారు. అలాగే దొరసానిపల్లి రోడ్డులోని మహేంద్ర నగర్‌లో రోడ్డు మీదవున్న చెత్తను వెంటనే పారిశుధ్య కార్మికులతో తొలగించారు. పట్టణంలోని రామేశ్వరంలో నీరు సరిగా రాలేదని తెలుపగ ఆ ప్రాంతంలో వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగము వారి ద్వారా సందర్శించి అక్కడ క్లోరిన్ టెస్ట్, నీటి నాణ్యతను పరిశీలించారు.

## దస్తగిరి స్వామి పండుగ

### - గ్రామంలో పెద్ద జెండా ఊరేగింపు



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన దువ్వూరులో ఘనంగా శ్రీశ్రీ హాజరత్ శుభహాని (దస్తగిరి) స్వామి పండుగ నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి దువ్వూరు గ్రామస్తులందరూ కుల, మతాలకతీతంగా కలిసి దస్తగిరి స్వామి పండుగను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ ప్రారంభించారు. సాయంత్రం గంధంతో పూజించి గ్రామంలోని పురువీధుల్లో పెద్ద జెండాను ఊరేగింపు నిర్వహించారు. దస్తగిరి స్వామి దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు .పెద్దలు, యువకులంతా సంతోషంగా పండుగ నిర్వహించారు.

# పథకాల ఊసే లేదు ప్రజల పైనే బాదుడు

### - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో తెలిపిన పథకాలు ఇంతవరకు అమలు చేయలేదని, కానీ నవంబర్ నుండి విద్యుత్ ఛార్జీల పెంపు తో ప్రజల పైనే బాదుడు మొదలైందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి నుండి కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో నెలకు 200 రూపాయల మేర (3 సిలిండర్లు సంవత్సరానికి 800 ఒక్కొక్కటి చొప్పున 2400) ప్రయోజనం కల్పించి, విద్యుత్ చార్జీలను పెంచితే దాదాపు నెలకు 400 రూపాయల వరకు అధిక భారం మోపనుందని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు పెంచితే వైసీపీ నుండి బషీర్ బాగ్ తరహా ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను ఇక్కట్లకు గురి చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 5 సంవత్సరాల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచమని, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారని గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన 5 నెలలలోనే గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు కట్టబెట్టిన ప్రజలకు 167 పైసల మేర పెంచి షాక్ ఇచ్చారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు జయంతి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పోసా భాస్కర్, గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 29న టౌన్ బ్యాంక్ ఎన్నికలు



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఎన్నికలను నవంబర్ 29న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ దుర్గమ్మ, సీఈఓ పివి ప్రసాద్ లు వెల్లడించారు. సోమవారం స్థానిక సిటిఎం రోడ్ లోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గమ్మ, సిఈఓ ప్రసాద్ లు మాట్లాడుతూ కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కు సంబంధించి మదనపల్లిలో రెండు, పుంగనూరు నందు ఒకటి కలిపి మూడు బ్రాంచ్ లు ఉన్నాయన్నారు. మూడు బ్రాంచ్ ల్లోనూ 3401 మంది సభ్యులు ఉన్నారని, వీరందరికీ ప్రస్తుతం ఓటు హక్కు ఉందన్నారు. అయితే 90 రోజుల లోపు డిఫాల్టర్ గా ఉన్న వారికి ఓటు హక్కు తీసేయడం జరుగుతుందని, ఆ విధంగా 204 మందికి నోటీసు లు జారీ చేశామని, వీరందరూ గడువు తేదీలోగా కంతులు చెల్లించి ఓటు హక్కును పొందాలన్నారు. ఇకపోతే బ్యాంకులో కంతులు పూర్తిగా చెల్లించి, అప్పు లేకుండా ఉన్న వారికి మాత్రమే డైరెక్టర్ గా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. నవంబర్ 11న ముఖ్య కార్యదర్శిచే ఎన్నికల జాబితా ప్రచురించడం జరుగుతుందని, 22వ తేదీ నామినేషన్ వేసుకోవచ్చు నన్నారు. 23వ తేదీ పరిశీలన, 24న ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. ఎన్నికలు అన్నివార్యమైతే 29వ తేదీ ఎన్నికల నిర్వహించి, అదే రోజున లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. కావున మెంబర్లు ఈ ఎన్నికలకు సహకరించాలని వారు కోరారు.

## విద్యార్థులకు ప్రయోజనకరం




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** గెస్ట్ లెక్చర్స్ విద్యార్థులకు ప్రయోజనకరమని సిఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ వై. సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సాయి రాజేశ్వరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఐటి వరంగల్ సిఎస్ఈ ఇంజనీరింగ్ కళాశాల నందు డిపార్టుమెంట్ ప్రొఫెసర్ పి. వెంకట సుబ్బారెడ్డి విద్యార్థులకు ఆడ్వాన్సుడ్ డేటా స్ట్రక్చర్ అండ్ అల్గరిథమ్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ లో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించటానికి ఈ గెస్ట్ లెక్చర్ ఉపయోగపడుతుందన్నారు. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ పరిష్కరించడానికి మెలకువలు, రీసర్చ్ ఒరియంటెడ్ గా ఈ అల్గారిథమ్స్ ఎలా ఉపయోగపడతాయి, ప్రాక్టికల్స్, మాథమ్యాటికల్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వేరియస్ అడ్వాన్సుడ్ డేటా స్ట్రక్చర్స్ గురించి వివరంగా తెలియజేశారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి విధ్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎస్ఈ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పీపీఆర్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లి పట్టణంలోని కొండమర్రిపల్లి జంక్షన్ నందు నూతనంగా నిర్మించిన పార్వతీ పరమేశ్వర ఫంక్షన్ హాల్ ను సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... పి పి ఆర్ ఫంక్షన్ హాల్ ఓనర్ భాస్కర్ గత కొన్ని సంవత్సరాలుగా ఆయనతో మంచి అవినాభావ సంబంధం ఉందని అలాంటి మంచి మిత్రుడు నేడు నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో భాస్కర్ వ్యాపార లావాదేవీలలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా నన్నారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వర ఫంక్షన్ హాల్ నిర్వాహకులు మంత్రివర్యులను బాణాసంచా డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికి పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రిను కలిశారు.

## కోర్టు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కోర్టు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు న్యాయవాదుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కోర్టు భవన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, దానికి కావాల్సిన 6 కోట్ల పైచిలుకు నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చెపిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రొద్దుటూరుకు మంజూరు అయిన అడిషనల్ సబ్ కోర్టు ను ప్రారంభించడానికి మరియు డిఆర్టీ కోర్టును జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సుదర్శన రెడ్డి, కార్యదర్శి గుర్రప్ప ఖాసిం, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, గొర్రె శ్రీనివాసులు, దాదాపీర్, కొండ రెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బైకు బోల్తా.. యువకుడి పరిస్థితి విషమం




**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** గుంతల రోడ్డు కారణంగా బైకు బోల్తా కొట్టడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె మండలంలో ఆదివారం రాత్రి జరిగిన సంఘటనకు సంబంధించి మదనపల్లె తాలూకా ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పెంచుపాడుకు చెందిన మదన్ మోహన్ (30) మదనపల్లిలోని ఓ పత్రిక కార్యాలయంలో సర్కులేషన్ ఆఫీసర్గా పనిచేస్తాడు. విధులు ముగించుకుని సోమవారం రాత్రి పది గంటల ప్రాంతంలో ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని బొమ్మ చెరువు సమీపాన మంద బండ వద్ద గుంతల రోడ్డులో బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. మతన పరిస్థితి విషమంగా ఉంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )